అంటున్నారు. అధికారి రూపంలో, తోడు రూపంలో, బాబా సమానరూపంలో స్మృతి చేయటం లేదు. అర్థమయ్యిందా ఇప్పుడు ఏమి చేయాలో? ఇప్పుడు ఏమి చేయాలి! సమాప్తి ఉత్సవం జరుపుకుంటారు కదా! లేక కేవలం నాట్యం చేస్తారా? మంచి మంచి డ్రామాలు వేస్తారు కదా? ఇప్పుడు ఈ కార్యం చేయాలి. ఎందుకంటే ఇప్పుడు సేవలో చాలా సమయం కావాలి. అక్కడ వారు పిలుస్తున్నారు. ఇక్కడ మీరు కదులుతున్నారు. అది బాగుండదు కదా? వారు వరదాని, మహాదాని అంటూ జ్ఞాపకం చేస్తున్నారు. ఇక్కడ మీరు బుద్ధి పనిచేయక ఏడుస్తున్నారు. (మూడ్ ఆఫ్). అప్పుడు వారికి ఫలాన్ని ఎలా ఇస్తారు? వారి దగ్గరకు కూడా మీ వేడి కన్నీళ్ళు చేరుకుంటాయి. వారు కూడా భయపడుతున్నారు. ఇప్పుడు జ్ఞాపకం ఉంచుకోండి. మేము బ్రహ్మాబాబాతో పాటూ ఇష్టదేవత పూజ్యాత్మలం అని. మంచిది.

సదాకాలికంగా తీవ్ర పురుషార్థి, తీవ్రగతితో సేవ చేసే ఎవరెడీ పిల్లలకు, సదా విశ్వ పరివర్తన నుండి సమస్యను పరివర్తన చేసే సమాధాన స్వరూప పిల్లలకు, సదా దయా హృదయులుగా అయ్యి భక్తాత్మలకు మరియు బ్రాహ్మణాత్మలకు స్నేహీ మరియు సహయోగిగా ఉండే శ్రేష్టాత్మలకు, సదా సమస్యలకు అతీతంగా ఉండేవారికి, కర్మాతీత వానప్రస్థ స్థితిలో స్థితులయ్యే వారికి, సంపన్న స్వరూప పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరివర్తనని అవినాశిగా తయారు చేసుకోండి ...... 9-3-84

శక్తిశాలి స్థితిలో స్థితి చేసే సర్వశక్తివంతుడైన శివబాబా మాట్లాడుతున్నారు.

బాప్‌దాదా ఛాత్రకులైన పిల్లలందరిని చూస్తున్నారు. అందరినీ కలుసుకోవాలి మరియు తయారవ్వాలి అనే సంలగ్నత ఉంది. వినటంలో నెంబర్‌వన్ ఛాత్రకులుగా అవుతున్నారు. కలుసుకోవటంలో నెంబర్ ఉంది. మరియు తయారవ్వటంలో శక్తిననుసరించి సమానంగా అవుతున్నారు. కానీ శ్రేష్టాత్మలు, బ్రాహ్మణాత్మలు అందరూ మూండిటికీ తప్పక చాత్రకులుగా ఉన్నారు. నెంబర్ వన్ చాత్రకులు మాష్టర్ మురళీధరులుగా, మాష్టర్ సర్వశక్తివాన్‌గా బాబా సమానంగా సదా మరియు సహజంగా తయారవుతున్నారు. వినటం అంటే మురళీధరులుగా అవ్వటం, కలుసుకోవటం అంటే సాంగత్యం యొక్క రంగులో ఆ సమానమైన శక్తులు, గుణాల రంగులోనికి వెళ్ళటం, తయారవ్వటం అనగా సంకల్పం యొక్క అడుగుపై, మాట యొక్క అడుగుపై, కర్మ యొక్క అడుగుపై అడుగు వేసుకుంటూ బాబా సమానంగా తయారవ్వాలి. పిల్లల సంకల్పం మరియు బాబా సంకల్పం సమానంగా అనుభవం అవ్వాలి. మొదటి నెంబర్ చాత్రకులు అని ఇలాంటి వారిని అంటారు. మూడింటిలో పరిశీలించుకోండి నేనెవరు? అని. పిల్లలందరి యొక్క ఉత్సాహ ఉల్లాసాలతో నిండిన సంకల్పరూపీ బీజం శక్తిశాలిగా ఉంది కానీ భూమి, జ్ఞానం అనే గంగాజలం మరియు స్మృతి అనే పొగ లేదా వేడిమి ఉండాలి. మాటిమాటికీ స్వధ్యాస అనే రేఖను చూసారు. దానిలో అక్కడక్కడ సోమరిగా అయిపోతున్నారు. ఒక్క విషయంలో లోపంగా ఉండటం వల్ల సంకల్పరూపీ బీజం సదా ఫలం ఇవ్వటంలేదు. కొంచెం సమయం కోసం ఒక సీజన్, రెండు సీజన్‌లు ఫలం ఇస్తుంది కానీ సదాకాలిక ఫలం ఇవ్వటం లేదు. మరలా ఆలోచిస్తున్నారు. బీజం

Created by Universal Document Converter

అయితే శక్తిశాలిగా ఉంది. ప్రతిజ్ఞను ఫక్కా చేసుకున్నారు. స్పష్టంగా కూడా అయిపోయింది. మరలా తెలియదు ఏమి అయ్యిందో అని. 6 నెలలు చాలా ఉల్లాసాలతో ఉన్నారు. మరలా నడుస్తూ నడుస్తూ ఏమైందో తెలియదు. దీని కోసం మొదట వినిపించిన విషయాలపై సదా ధ్యాస ఉండాలి.

రెండవ విషయం: తొందరగా చిన్న చిన్న విషయాలలో భయపడిపోతున్న కారణంగా చిన్న విషయాన్ని కూడా పెద్దదిగా చేసేసుకుంటున్నారు. ఉన్నది చీమలా. కానీ దానిని ఏనుగులా చేసేసుకుంటున్నారు. అందువలన సమానత ఉండటం లేదు. సమానత లేని కారణంగా జీవితంలో బరువు అయిపోతున్నారు. ఉంటే నషాలో పూర్తిగా పైకి ఎక్కేస్తున్నారు. లేకపోతే చిన్న రాయి కూడా క్రింద కూర్చోబెట్టేస్తుంది. జ్ఞాన సాగరులుగా అయ్యి సెకనులో దానిని తొలగించటానికి బదులు రాయి వచ్చింది. ఆగిపోయాం. క్రిందికి వచ్చేసాం. ఇది ఇలా అయిపోయింది. ఇలా ఆలోచించటం ప్రారంభిస్తున్నారు. రోగిగా అయిపోయాం. జ్వరం లేదా నొప్పి వచ్చేసింది. ఇలా ఆలోచిస్తూ, చెప్తూ ఉంటే ఏమవుతుంది? అలాగే వచ్చే చిన్న చిన్న విషయాలను తొలగించండి. ప్రక్కకు నెట్టండి మరియు ఎగిరిపోండి. అయిపోయింది. రోగం వచ్చేసింది అని సంకల్పంలో బలహీనం అవ్వవద్దు. మందు వేసుకోండి మరియు ఆరోగ్యంగా అవ్వండి. ఒక్కొక్కసారి బాప్‌దాదా పిల్లల యొక్క ముఖాన్ని చూసి ఆలోచిస్తున్నారు ఇప్పుడిప్పుడే ఎలా ఉన్నారు, మరలా ఇప్పుడిప్పుడే ఎలా అయిపోయారు, వీరు వీరేనా లేక ఇంకొకరా అని. తొందరగా పైకి, క్రిందకు అయిపోతే ఏమవుతుంది? తల బరువు అయిపోతుంది. స్థూలంగా కూడా ఇప్పుడిప్పుడే పైకి మరలా ఇప్పుడిప్పుడే క్రిందకు వచ్చేస్తుంటే చక్రంలా అనిపిస్తుంది కదా! ఈ సంస్కారాన్ని పరివర్తన చేసుకోండి. మా అలవాటే ఇది అని ఆలోచించకండి. దేశం కారణంగా, వాయుమండలం కారణంగా, జన్మ సంస్కారాల కారణంగా ఇలా అవుతూనే ఉంటుంది అనేటటువంటి మాన్యతలు బలహీనంగా తయారుచేస్తాయి. జన్మ మారింది కాబట్టి సంస్కారాలు కూడా మారాలి. విశ్వపరివర్తకులు అయితే ముందే స్వపరివర్తకులుగా ఉంటారు కదా! మీ యొక్క ఆది, అనాది స్వభావసంస్కారాలను తెలుసుకోండి. అసలు సంస్కారాలు అవి. ఇవి అయితే నకిలీవి. నా సంస్కారం, నా అలవాటు అనేవి మాయకి వశీభూతం అయిన సంస్కారాలు. శ్రేష్ఠాత్మలైన మీ యొక్క అనాది, ఆది సంస్కారాలు కాదు. అందువలన ఈ విషయాలపై మరలా ధ్యాస ఇప్పిస్తున్నారు. రివైజ్ చేయిస్తున్నారు. ఈ పరివర్తనని అవినాశిగా చేసుకోండి.

విశేషతలు కూడా చాలా ఉన్నాయి. స్నేహంలో మొదటి నెంబర్. సేవ యొక్క ఉల్లాసంలో మొదటి నెంబర్. స్థూలంగా దూరంగా ఉన్నా కానీ సమీపంగా గ్రహించే శక్తి చాలా ఉంది. అనుభూతి శక్తి కూడా చాలా తీవ్రంగా ఉంది. సంతోషం అనే ఊయలలో ఊగుతున్నారు. ఓహో! బాబా! ఓహో! పరివారం, ఓహో! డ్రామా అనే పాట కూడా చాలా బాగా పాడుతున్నారు. దృఢత యొక్క విశేషత బాగుంది. గ్రహించే బుద్ధి కూడా తీవ్రంగా ఉంది. బాబా మరియు పరివారానికి చాలా ప్రియమైన పిల్లలు. రకరకాల కొమ్మలు కలిసి ఒక గంధం వృక్షంలా అయ్యే ఉదాహరణ కూడా బాగుంది. ఎన్ని విశేషతలు. విశేషతలు ఎక్కువ, బలహీనత ఒక్కటే. ఆ ఒక్కటినీ తొలగించుకోవటం సహజమే కదా! సమస్యలు సమాప్తి అయిపోయినవి కదా! మంచిది. మనస్సు యొక్క స్వచ్ఛతతో అన్నీ చెప్పేయటంలో మొదటి నెంబర్. విశేషతల మాల తయారుచేస్తే చాలా

Created by Universal Document Converter

పెద్దది తయారవుతుంది. అయినా కానీ బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. 99 శాతం చేసారు. ఇంకా 1 శాతం ఉంది. అది కూడా పరివర్తన కానున్నది. అర్థమైందా. ఎంత మంచిగా ఉన్నారు! ఇప్పుడిప్పుడే మారిపోయి 'కాదు' అనే దాని నుండి 'అవును' అంటున్నారు. ఇది కూడా విశేషతే కదా! సమాధానం చాలా బాగా ఇస్తున్నారు. వారిని అడుగుతున్నాను శక్తిశాలి యేనా? విజయీయేనా? ఇప్పటి నుండే అని చెప్తారా? ఇది పరివర్తనా శక్తి తీవ్రంగా ఉన్నట్లు. కేవలం చీమతో లేదా ఎలుకతో భయపడిపోయే సంస్కారం ఉంది. మహావీర్‌గా అయ్యి చీమని పాదాల క్రింద ఉంచండి. ఎలుకని వాహనంగా చేసుకోండి. వినాయకునిగా అయిపోండి. ఇప్పటి నుండి విఘ్న వినాశకుడిగా అంటే విఘ్నేశ్వరునిగా అయిపోయి ఎలుకపై స్వారీ చేయటం మొదలు పెట్టాలి. ఎలుకతో భయపడకూడదు. ఎలుక శక్తులను త్రెంచేస్తుంది. సహనశక్తిని సమాప్తి చేసేస్తుంది. సరళత, స్నేహం అన్నీ త్రెంచేస్తుంది. చీమ తిన్నగా తల మీదికి వెళ్ళిపోతుంది. అలజడితో స్మృహ తప్పేలా చేస్తుంది. ఆ సమయంలో అలజడి చేసేస్తుంది కదా! మంచిది.

సదా మహావీర్‌గా అయ్యి శక్తిశాలి స్థితిలో స్థితులు అయ్యేవారికి, ప్రతీ సంకల్పం, మాట మరియు కర్మ ప్రతీ అడుగులో అడుగు వేసేవారికి, బాబాతో పాటూ నడిచే సత్యమైన జీవిత తోడులకు, సదా తమ విశేషతలు ఎదురుగా ఉంచుకుని బలహీనతలను సదాకాలికంగా వీడ్కోలు ఇచ్చేవారికి, సంకల్పరూపీ బీజాన్ని సదా ఫలదాయకంగా చేసుకునేవారికి, ప్రతీ సమయం బేహద్ యొక్క ప్రత్యక్షఫలం తినేవారికి, సర్వప్రాప్తులతో ఊయలలో ఊగేవారికి, సదా సమర్థ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంతుష్టత.....12-3-84

సర్వఖజానాలతో మరియు శక్తులతో సంపన్నంగా తయారుచేసే బాప్‌దాదా తన యొక్క ప్రసన్నచిత్త్, సంతుష్ట పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న దూరంగా ఉంటూ సమీపంగా ఉండే పిల్లలందరి యొక్క సంతుష్టత లేదా ఆత్మీయత మరియు ప్రసన్నత యొక్క చిరునవ్వుని చూస్తున్నారు. సంతుష్టత అనేది ఆత్మీయతకు సహజవిధి, ప్రసన్నత అనేది సహజసిద్ధి. ఎవరి దగ్గరైతే సంతుష్టత ఉంటుందో వారు తప్పకుండా ప్రసన్న స్వరూపంగా కనిపిస్తారు.సంతుష్టత అనేది సర్వప్రాప్తి స్వరూపం. సంతుష్టత అనేది సదా ప్రతి విశేషతను ధారణ చేయటంలో సహజసాధనం. సంతుష్టత యొక్క ఖజానా స్వతహాగానే సర్వ ఖజానాలను తన వైపు ఆకర్షితం చేసుకుంటుంది. సంతుష్టత అనేది జ్ఞాన సబ్జెక్టు యొక్క ప్రత్యక్షఋజువు.సంతుష్టత అనేది నిశ్చింతాచక్రవర్తిగా తయారుచేస్తుంది. సంతుష్టత అనేది సదా స్వమానమనే సీట్‌పై సెట్ అయ్యి ఉండేటందుకు సాధనం. సంతుష్టత మహాదానిగా, విశ్వకళ్యాణి, వరదానిగా సహజంగా మరియు సదా తయారుచేస్తుంది. సంతుష్టత హద్దు యొక్క నాది నీది అనే చక్రాల నుండి ముక్తి చేసి స్వదర్శనచక్రధారిగా చేస్తుంది. సంతుష్టత సదా నిర్వికల్పంగా, ఏకీరస విజయీ ఆసనధారిగా తయారుచేస్తుంది.సదా బాప్‌దాదా యొక్క హృదయసింహాసనాధికారిగా, సహజ స్మృతి తిలకధారులుగా, విశ్వపరివర్తన యొక్క సేవా


Created by Universal Document Converter